# ఎదురు తురుపు

"ఇంత చీకట్లో ఒక్కతెవూ ఇంటికి వెళ్ళగలవా? రోజూ ఎన్ని భయానకమైన హత్యలు జరుగుతున్నాయో పత్రికలు చూస్తే తెలుస్తుంది. నిజంగా నీకు మతిపోతున్నాది డియర్... నేను కూడా నీతో వస్తాను...మాట్లాడవేం డార్లింగ్... నేను రావటం నీకు ఇష్టం లేదన్నమాట. అయితే రేపు కలుసుకుందాం అమ్మాయ్ గుడ్‌నైట్" అన్నాడు యువకుడు ఆ రాత్రి.

హాయిగా మజాఐన భోజనంచేసి, నాలుగు బాదంఫీర్లు త్రాగిన అమ్మాయి గబగబా మెట్లు దిగి రోడ్డుమీదకు వచ్చింది రోమను రాణులకున్న గాంభీర్యంతో. బాట నిర్మానుష్యంగా వున్నది. రావణాసురుని మీసాల్లా కారుచీకట్లు. ఒక వింత భయంతో సుందరి వణికిపోయింది. అకస్మాత్తుగా పరుగు మొదలుపెట్టింది.

దూరంగా ఉన్న మసకదీపపు వెలుతురులో ఏదో మనుష్యాకారం కన్పించిందామెకు. తెల్లని పళ్ళన్నీ బయటపెట్టి ఎవడో దుర్మార్గుడు వికటాట్టహాసం చేస్తున్నట్టూ, అతని చేతిలో పిస్తోలు ఉన్నట్టూ ఆ జవ్వని ఊహించుకుంది. జీవితం ఒక పీడకల. సుందరస్వప్నం కరిగిపోయింది. ఆమె దీపందగ్గరకు వచ్చింది. అక్కడ వున్నది ఎవరో ఒక ముదుసలి అనాథస్త్రీ. ఇరవై గజాల దూరంలో బెంచీమీద ఇంకొక మానవాకారం గోచరించింది ఈ అందాలరాణికి. అబ్బే ఈ మనుష్యులను నమ్మకూడదు. సృష్టి అంతా మోసం, దగా. బెంచీమీద మనిషి పోలీసువాడేమో! అయినా పోలీసు వాళ్ళలో మాత్రం ఏమంత నిజాయితీ ఉందిలే అనుకుంది అమ్మాయి.

గుండెలు ఆగిపోతాయేమో అన్నంత తీవ్రంగా ఆమె పరుగు లంకించుకుంది.


రాజూ - పేదా

(నండూరి రామమోహనరావు)

పోస్టుఖర్చులు ప్రత్యేకం.

వెల : 2-0-0

ఆంధ్రగ్రంథమాల, మదరాసు. 1.


ఆవిడ చేతుల్లోంచి రెండుమూడు వస్తువులు క్రిందపడిపోయాయి. ఒక్కొక్క అడుగ ముందుకు వేస్తున్నకొద్దీ ఒంటరితనం ఎక్కువవుతున్నది.

అడ్డదారిగుండా ఇంటికి వెళ్లాలనుకున్న తోయజాక్షి దారితప్పింది. అప్పటికి రాత్రి పన్నెండు గంటలయింది. ఇద్దరు మనుష్యులు తనను వెంబడిస్తున్నట్టు అకస్మాత్తుగా ఆమె గుర్తించింది. ఆమె గుండె ఢామ్మని పేలిపోయినంత పని అయింది. గబగబా సమీపంలో వున్న ఇంటిదగ్గరకు వెళ్ళి తలుపు కొట్టింది. ఎవరూ తలుపు తీయలేదు. సాలెపురుగు బొద్దింకను పట్టుకుంటుందేమో! మళ్ళీ ఆమె పరుగు మొదలుపెట్టింది. సుదూరంలో ఆమె వెనుక రెండు నీడలు. వాళ్లను

## శ్రీ గోపాల చక్రవర్తి

బోల్తా కొట్టిద్దామనుకుని చప్పున ఒక సందులోకి తిరిగింది ఆమె. ఈ సందు మరీ అంధకారంగా వుంది-అజ్ఞాని మస్తిష్కంలా. ఆమె కట్టెదుట ఎవరో ఒక మనిషి కన్పించాడు. భగవంతుడు నాలో వున్నాడు. ఈ లోకంలో మాత్రం సత్పురుషులు ఉండరా అనుకుంది అమ్మాయి. అతను కూడా ఇంటికి వెళ్తున్న మనిషి కాబోలు. అతనివద్దకు వెళ్ళి "ఏమండోయి. ఆపదలో వున్న స్త్రీని. ఎవరో ఇద్దరు దుర్మార్గులు నన్ను వెంబడిస్తున్నారు. మీరు రక్షించాలి" అంది గుక్క తిప్పుకోకుండా. "నేను మూడో దుర్మార్గుణ్ణి" అని కఠోరంగా అరుస్తూ ఆ పురుషవ్యక్తి ఆమె నెత్తిమీద బలంగా ఒక దెబ్బవేశాడు. చైతన్యం లేకుండా కుప్పలా ఆమె కూలిపోయింది, ధాత్రీమాత వొడిలోకి. ఆమె మెడలో వస్తువులు కాజేసి ఆ బుద్ధిమంతుడు పలాయనం చిత్తగించాడు.

సరిగా ఈ సమయానికే ఆమెను వెంబడిస్తున్న ఇద్దరు మగవాళ్ళూ సందు మలుపులోకి వచ్చారు.

"అబ్బే ఆవిడ ఈ సందులోకి రాలేదురా భాయ్. ఈసరికి హాయిగా ఇంటికి వెళ్ళిపోయి వుంటుంది" అన్నాడు ఒకడు.

"అదే నేనూ అనుకుంటున్నాను బ్రదర్. ఆమె సురక్షితంగా ఇలు సేరి వుంటుంది.



అయినా, ఇంత రాత్రివేళ ఒంటరిగా వాళ్ళు తిరగడం మంచిదికాదు సుమీ" అన్నాడు రెండోవాడు.

"నిజం సుమీ. మనమే ఆమెకు కనబడకపోతే ఏ దొంగో ఆమె గొంతుక నులిమివేసేవాడే" అన్నాడు మొదటివాడు.

వాళ్ళిద్దరూ 'లారలప్పా' పాడుకుంటూ పయనం సాగించారు. ★

(ఒక ఆంగ్ల కథకు అనుసరణ)